# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 21.07.2025 | 24 క్యారెట్లు 10,004.00 | కిలో వెండి 1,26,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:203

www.vishalabharati.com


## చెత్తకు నిలయం.. కరెంట్ ఆఫీసు



- ఓల్డ్ పవర్ హౌజ్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

2 లో



## తెలంగాణ రాజకీయాల్లో
# అంతర్గత కుమ్ములాటలు

- రాజకీయ పార్టీల్లో అసమ్మతి రాగాలు సెగలు రేపుతున్నాయి
- ఇటీవలే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఈటెల
- ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు
- పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య పద్ధతిలో సీఎం ఎన్నిక
- మూడు పార్టీలు అసమ్మతి రాగాలను ఆపేలా చర్యలు

తెలంగాణలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో అసమ్మతి రాగాలు సెగలు రేపుతున్నాయి. ఈ మూడు పార్టీల్లో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు అంతర్గతంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ కార్యక్రమాలతో బీఆర్ఎస్లో కాక పుట్టిస్తుండగా, బీజేపీలో ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ వాడివేడి వ్యాఖ్యలు కమలం పార్టీని కుదిపేస్తున్నాయి. ఇక అధికార కాంగ్రెస్లో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన కామెంట్స్ హస్తం పార్టీలో దుమారాన్నే లేపుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ అంతర్గత సమస్యలను పరిష్కరించకపోతే ఈ మూడు పార్టీలకు ఇబ్బందులు తప్పవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో



## తెలంగాణని దోచుకోడానికి మళ్లీ ప్రయత్నాలు:
# ఎమ్మెల్సీ విజయశాంతి

**తెలంగాణ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా బోనాలు**

- హైదరాబాద్ లో ధూంధాంగా బోనాలు నిర్వహిస్తుంది
- ఉత్సవాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి పాల్గొన్నారు
- అమ్మవారి ప్రసాదాలను, శాలువను ఇచ్చి సత్కరించారు
- బోనాల వేడుకల్లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు
- రాష్ట్రంను ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నాము
- దుష్టశక్తులు పన్నాగాలు పన్ని రావడానికి ప్రయత్నిస్తున్నాయి

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ వ్యాప్తంగా ఆషాడ మాస బోనాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రజలంతా భక్తి భావనలతో బోనాల్ని జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో మహిళలు అంతా కలసి తమదగ్గరున్న ఆలయాలకు వెళ్లి మరీ బోనాల్ని సమర్పించుకుంటున్నారు. తమ మొక్కుల్ని తీర్చుకుంటున్నారు.

2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య ఆధారంగా డిసైడయ్యే కేంద్రప్రభుత్వం దక్షిణ భారతదేశ ప్రజల ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదని పేర్కొన్నారు. జైపూర్ లో జరుగుతున్న టాక్ జర్నలిజం 9 వ ఎడిషన్ చర్చ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ..

మిగతా 2 లో

# జాతీయ భాష అవసరం లేదు: కేటీఆర్

- టాక్ జర్నలిజం కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో నష్టం
- జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే ఊరుకోం
- ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు
- దేశానికి ఒక జాతీయభాష ఉండాల్సిన అవసరం లేదు
- - ప్రతి 250 కిలోమీటర్లకు మనదేశంలో భాషా, సంస్కృతి వేరే
- - ఇంగ్లీష్ తోనే అవకాశాలు మెరుగ్గా లభిస్తాయి

## వరంగల్‌లో అంతర్జాతీయ
# క్రికెట్ స్టేడియం

**రేవంత్ రెడ్డి క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారు**

- వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించాలని వినతి
  ఈ విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించారు
- ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి
- జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం
- వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మాత్రమే ఉంది



విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువత, క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైంది. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల బృందం, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి..

మిగతా 2 లో



విశాలభారతి, స్టేట్ బ్యూరో: హైదరాబాద్ నగరం అంతటా బోనాల పండుగ సందడి నెలకొంది. ఈ ఆధ్యాత్మిక వాతావరణంలో, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. ప్రముఖ లాల్ దర్వాజ సింహవాహిని మహాకాళి అమ్మవారి

మిగతా 2 లో

## పాతబస్తీలోని గల్లీ గల్లీకి
# హిందూ ఆలయాలు

- హైదరాబాద్ నగరం అంతటా బోనాల పండుగ సందడి
- లాల్ దర్వాజ సింహవాహిని మహాకాళి అమ్మవారి ఆలయంలో బండి సంజయ్
- బీజేపీ అధికారంలోకి వస్తే పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు
  హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరూ కలిసి పనిచేయాలి
- పండుగలు వచ్చినప్పుడు ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
21.07.2025
హైదరాబాద్

epaper.vishalabharati.com
www.vishalabharati.com



# చెత్తకు నిలయం.. కరెంట్ ఆఫీసు

పాలమూరు, విశాలభారతి :
ప్రతీరోజు ఆటోలు, ట్రాక్టర్లతో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో చెత్త సేకరిస్తున్నారు. అయినప్పటికీ కొన్నిచోట్ల చెత్త గుట్టలు గుట్టలుగా నిల్వ ఉంటోంది. అక్కడే మల, మూత్ర విసర్జన చేయటంతో ఇబ్బందిగా మారుతోంది. పట్టణంలోని ఓల్డ్ పవర్ హౌజ్ కార్యాలయం చెత్త పారవేయడానికి, మల, మూత్ర విసర్జనకు నిలయంగా మారింది. పక్కనే అంబాభవాని ఆలయం, విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నప్పటికీ కొందరు చెత్తను యథేచ్ఛగా పారవేస్తున్నారు. మోటార్ లైన్‌లోని వ్యాపారస్థులకు రెగ్యులర్‌గా చెత్తసేకరణకు ట్రాక్టర్లు రెండు సార్లు వస్తున్నా.. కరెంటు ఆఫీసు దగ్గరే వేస్తున్నారు. చెత్త అధికమైనప్పుడు కాల్చటంతో పక్కనే సబ్‌స్టేషన్ ఉండటంతో ప్రమాదం జరిగితే నష్టాన్ని ఊహించలేమని విద్యుత్‌శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ స్థలం వరకు కంచె వేయాలని ప్రయత్నించినా.. ఎవరి స్థలం ఎక్కడి వరకు ఉంటే తేలకుండా కోర్టు పరిధిలో ఉంది.

# తెలంగాణ రాజకీయాల్లో అంతర్గత కుమ్ములాటలు

- రాజకీయ పార్టీలో అసమ్మతి రాగాలు సెగలు రేపుతున్నాయి
- ఇటీవలే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా
- కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి మాట్లాడిన ఈటెల
- ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు
- పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రజాస్వామ్య పద్ధతిలో సీఎం ఎన్నిక
- మూడు పార్టీలు అసమ్మతి రాగాలను ఆపేలా చర్యలు



అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు కల్వకుంట్ల కవిత రాసిన లేఖ విడుదల కావడం, ఆ తర్వాత పార్టీలో "దయ్యాలున్నాయని" వ్యాఖ్యలు చేయడం నుంచి తెలంగాణ జాగృతి జెండా, ఎజెండా వరకు గులాబీ పార్టీలో తీవ్ర ప్రకంపనలు రేపుతున్నాయి. ఏకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనే కవిత నేరుగా అసమ్మతి అస్త్రం సంధించడం విశేషం. ఇప్పటివరకు దీనిపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గాని, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గాని ఎలాంటి చర్యలు తీసుకోని పరిస్థితి ఉంది. ఇలాగే కవిత తన సొంత ఎజెండాతో పని చేసుకుంటూ పోతే చర్యలు తప్పవన్న చర్చ పార్టీలో సాగుతోంది. ఏది ఏమైనా ప్రతిపక్షంగా బలపడాల్సిన తరుణంలో ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న వ్యాఖ్యలు, రాజకీయంగా వేస్తున్న అడుగులు ఆ పార్టీని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పార్టీ ముఖ్యులు అంతర్గతంగా మదనపడుతున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణే తాను చేపడుతున్నట్లు కవిత చెబుతున్నారు. రానున్న రోజుల్లో ఈ అసమ్మతి రాజకీయం ఏ తీరం చేరుతుందో వేచి చూడాల్సిందే.

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఉండి, చివరిలో తప్పిపోయినప్పటి నుండి ఎంపీ ఈటల రాజేందర్ రాజకీయంగా కొంత మౌనంగా ఉన్నారు. అయితే ఇటీవలే కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన తర్వాత ఆయన చేసిన కామెంట్స్‌పై బీజేపీలో రచ్చ రచ్చే నడిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి "ఏటీఎంగా మారిందని" ప్రధాని మోదీ గతంలో వ్యాఖ్యలు చేశారు. అయితే కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన తర్వాత ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టు క్యాబినెట్ అనుమతితోనే నిర్మించారు, నేను ఆర్థిక మంత్రిగా నిధుల విషయంలో మాత్రమే జోక్యం చేసుకున్నాను" అని చెప్పారు.

"కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు మేలు చేసేదే, కానీ ఇందులో అవినీతి జరిగింది" అని కూడా చెప్పారు. అయితే ఇది ప్రధాని మోదీ వ్యాఖ్యలకు భిన్నంగా ఉందన్నది బీజేపీలోని కొందరి వాదన. దీనిపై వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ "తాము మాట మార్చేందుకు ఊసరవెల్లులం కాదని, ప్రధాని మోదీ అభిప్రాయమే పార్టీ అభిప్రాయమని" కుండబద్దలు కొట్టారు. ఇలా ఈ అంశం ఇరువురి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. అధ్యక్ష పదవిని ఆశించినా హైకమాండ్ నుండి అతనికి గ్రీన్ సిగ్నల్ దక్కలేదు. ఆ పదవిని రాంచందర్ రావు ఎగురేసుకుపోయారు. అప్పటి నుండి ఈటలకు ప్రాధాన్యత ఉందన్న వాదన బీజేపీలో ఉంది. ఈ క్రమంలోనే ఈటల పార్టీలోని అసంతృప్తి నేతలతో మంతనాలు జరుపుతున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈరోజు శామీర్‌పేటలోని తన నివాసంలో చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

ఈ వ్యాఖ్యలన్నీ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి మాట్లాడినవే అన్న చర్చ సర్వత్రా సాగుతోంది. ఇటీవలే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయడం ఆ పార్టీలోని విభేదాలను ఆవిష్కరిస్తే, ఎంపీ ఈటల రాజేందర్ ఈరోజుటి వ్యాఖ్యలు పార్టీలోని అంతర్గత విభేదాలు తారాస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది.

అధికార కాంగ్రెస్లో కోమటిరెడ్డి కలకలం బీఆర్ఎస్, బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఇలా ఉంటే, అధికార పార్టీ కాంగ్రెస్ కూడా ఇందుకు మినహాయింపు కాదని ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తేల్చి చెబుతున్నాయి. "పదేళ్లు నేనే సీఎం ఉంటా" అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. సీఎం పదవిని పార్టీలో "ఎవరూ శాశ్వతంగా రాయించుకోలేరని", పార్టీలో "అందరి సమిష్టి నిర్ణయమని" సీఎం రేవంత్ రెడ్డిపై కౌంటర్ అటాక్ చేశారు. ఇది "పార్టీ విధానాలకు వ్యతిరేకం" అన్నారు. పార్టీని "సామ్రాజ్యంలా భావిస్తే, పార్టీ నేతలు, కార్యకర్తలు సహించరని" చెప్పారు.

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు "ప్రజాస్వామ్య పద్ధతిలో సీఎం ఎన్నిక ఉంటుందని" చెప్పారు. అంతే కాకుండా సీఎం పదవికి "తాను రేసులో ఉన్నానని", మంత్రి పదవి కూడా దక్కకపోవడం పట్ల "తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు" రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు నేరుగా సీఎంను ఉద్దేశించినవే కావడంతో కాంగ్రెస్ లోనూ అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఉందని అర్థమవుతోంది. బీఆర్ఎస్ , బీజేపీలో ఉన్నట్లే కాంగ్రెస్ లోనూ అసమ్మతి వర్గం తయారవుతోందని తెలుస్తోంది. అయితే రానున్న రోజుల్లో ఈ మూడు పార్టీలు అసమ్మతి రాగాలను ఆపేలా ఎలాంటి చర్యలు తీసుకుంటాయన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఈ అసమ్మతి నేతలు సైతం పార్టీలో "ఉంటారా, వేరు కుంపటి పెడతారా" అన్న చర్చ నడుస్తోంది.

## తెలంగాణని దోచుకోడానికి మళ్లీ ప్రయత్నాలు:
# ఎమ్మెల్సీ విజయశాంతి

- తెలంగాణ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా బోనాలు
- హైదరాబాద్ లో ధూంధాంగా బోనాలు నిర్వహిస్తుంది
- ఉత్సవాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి పాల్గొన్నారు
- అమ్మవారి ప్రసాదాలను, శాలువను ఇచ్చి సత్కరించారు
- బోనాల వేడుకల్లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు
- రాష్ట్రంను ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నాము
- దుష్టశక్తులు పన్నాగాలు పన్ని రావడానికి ప్రయత్నిస్తున్నాయి



ఈ నేపథ్యంలో హైదరాబాద్ లో బోనాల్ని తెలంగాణ ప్రభుత్వం ధూంధాంగా నిర్వహిస్తుంది. ఇప్పటికే దీని కోసం 20 కోట్లను కూడా కేటాయించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి బోరబండ పోచమ్మ బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆదివారం పాల్గొన్నారు. అమ్మవారికి బోనాలను విజయశాంతి సమర్పించుకుని ప్రత్యేకంగా మొక్కులు మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విజయశాంతిని అమ్మవారి ప్రసాదాలను, శాలువను ఇచ్చి ఘనంగా సత్కరించారు. బోరబండ బోనాల వేడుకల్లో విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ రాష్ట్రంను ఎన్నో పోరాటాలు చేసి మరీ సాధించుకున్నామని చెప్పారు. ఎంతో బంది బలిదానాలు చేసుకున్న తర్వాత తెలంగాణ కలసాకారమైందన్నారు. అదే విధంగా.. కొన్ని దుష్టశక్తులు పన్నాగాలు పన్ని.. తెలంగాణ లోపలికి రావడానికి ప్రయత్నిస్తున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అనేది అక్షయపాత్ర అని చెప్పారు. తెలంగాణని దోచుకోడానికి మళ్లీ ప్రయత్నాలు జరుగుతున్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ప్రతి ఒక్కరు తెలంగాణ కోసం ముందుకు రావాలన్నారు . అధర్మం చేసే వారి పీచమణిచి, న్యాయం కోసం కాంగ్రెస్ తో కలిసి పోరాటం చేద్దామన్నారు. అదే విధంగా దుష్టశక్తులు మాట్లాడే మాటల్ని నమ్మొద్దని కూడా తెల్చిచెప్పారు. తెలంగాణ ప్రజలు తెలంగాణను తమ గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటారని, ఇతరుల్ని రానియవద్దని కూడా స్పష్టం చేశారు. తెలంగాణ వినాశనం కోరిన వారికి నాశనం తప్పదన్నారు. గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ లు కాదని.. ఎలుగెత్తి జై తెలంగాణ అనాలని విజయ శాంతి అన్నారు.

ఈ క్రమంలో ఇటీవల బనక చర్ల ప్రాజెక్ట్ వివాదం రెండు తెలుగుస్టేట్స్ ల మధ్యలో నీటి రచ్చ నడుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దీనిపై చర్చలు ఉండవని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంకు లేఖను రాశారు. మరొవైపు కేటీఆర్ ఇటీవల.. సీఎం రేవంత్ పై ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ కు విజయ్ శాంతి ఇండైరెక్ట్ గా పంచ్ లు వేసిందని అంటున్నారు. కేటీఆర్, ఏపీ మంత్రి నారాలోకేష్ తో కుమ్మక్కైయ్యాడని అందుకే విజయశాంతి ఈ విధంగా వ్యాఖ్యలు చేసి ఉంటారని నెట్టింట ప్రచారం జరుగుతుంది.

# జాతీయ భాష అవసరం లేదు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. మంద బలం, అధికారం ఉందని జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు.

కేటీఆర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం ఉందన్న కేటీఆర్, తనకు ఇష్టం వచ్చినట్లు చేస్తానని బిజెపి అనుకుంటే దాని పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండియాలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఓటు హక్కును కోల్పోకూడదు. బిహార్ లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ మొదటిసారి కాదు. ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల కమిషన్ ఏం చేస్తుంది? బిహార్ లో జరుగుతున్న పరిణామాలపై మాకు చాలా అభ్యంతరాలు ఉన్నాయి. మిగతా రాష్ట్రాలపై ఇది ప్రభావం చూపనుంది.

రాజకీయ లబ్ధి కోసం ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు , విద్వేషాలు సృష్టించడం చాలా సులభం. వారు, మనము అని ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలకు అనుగుణంగా బిహార్ పరిణామాలు ఉన్నాయి. ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన , నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని కాదు. ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారు. నగరాల్లో ఓటింగ్ శాతం చాలా తక్కువగా ఉండడం ఇందుకు ఒక కారణం. ఎన్నికల తరువాత ఫలితాల మీద మాట్లాడటం కంటే ఎన్నికలకు ముందే వాటిపై దృష్టి పెట్టాలి. ఇండియా లాంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒక్క వ్యక్తి ఓటు కోల్పోయిన కూడా దానిమీద చర్యలు తీసుకోవాలి. బిహార్లో ఐదు లక్షల మంది ఓట్లు గల్లంతు అంటున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం.

**ఫ్యామిలీ ప్లానింగ్ లో ఉత్తరాది రాష్ట్రాలు ఫెయిల్**

ఉత్తర భారత దేశంలో ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయలేక ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో



1950 నుంచి ఇప్పటివరకు 239 శాతం జనాభా పెరిగింది. అదే కేరళలో 69 శాతం మాత్రమే పెరిగింది. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ను అద్భుతంగా అమలుపరిచిన కేరళ లాంటి దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయించడం అన్యాయం కాదా? యూపీ లాంటి ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంట్లో ప్రాతినిధ్యం పెంచి దక్షిణాదికి తగ్గిస్తామనడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదు.

**జాతీయ భాష అవసరం లేదు..**

దేశానికి ఒక జాతీయభాష ఉండాల్సిన అవసరం లేదు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశం అద్భుతంగా పురోగమిస్తుంది. ప్రతి 250 కిలోమీటర్లకు మనదేశంలో భాషా, సంస్కృతి ,ఆహారం, వేషభాషలు మారుతాయి. ఈ విషయంలో యూరప్ నకు ఇండియాకు చాలా దగ్గర పోలికలు ఉన్నాయి. ఎన్ని వైరుధ్యాలు ఉన్నా మనం ఇంకా కలిసే ఉన్నాము. జాతీయ భాష చేస్తే తక్కువ ప్రజలు మాట్లాడే భాషలు కాలక్రమంలో కనుమరుగు అవుతాయి. చాలా దేశాల్లో ఇంగ్లీష్ మాట్లాడుతారు. ఇంగ్లీష్ తోనే అవకాశాలు లభిస్తాయి. హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్తే ప్రయోజనం ఉంటుందా ' అని కేటీఆర్ ప్రశ్నించారు.

## వరంగల్‌లో అంతర్జాతీయ
# క్రికెట్ స్టేడియం

- రేవంత్ రెడ్డి క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారు
- వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించాలని వినతి
- ఈ విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించారు
- ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి
- జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం
- వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మాత్రమే ఉంది

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించి.. వెంటనే అధికారులను విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.

వరంగల్ క్రీడాభివృద్ధికి ఎమ్మెల్యేల కృషి..హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ వద్ద ఉన్న సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. రాష్ట్రంలో యువతకు నాణ్యమైన విద్య, క్రీడా ప్రోత్సాహం అందించడంలో సీఎం తీసుకుంటున్న చర్యలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఇప్పటికే అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించారని.. కొందరు అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా పొందారని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రస్తుతం వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మాత్రమే ఉందని.. అయితే అది పెరుగుతున్న జనాభా, క్రీడాకారుల అవసరాలను తీర్చలేకపోతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో.. హనుమకొండ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాల ఏర్పాటుతో పాటు.. ప్రత్యేకంగా ఒక క్రికెట్ స్టేడియం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. దీనికోసం అవసరమైన 30 ఎకరాల కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలో.. జాతీయ రహదారి 163కి ఆనుకుని అందుబాటులో ఉందని వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

వరంగల్ అభివృద్ధికి సీఎం హామీ..వరంగల్ నగరం హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా.. ఉత్తర తెలంగాణలో విద్యా, వైద్య, ఇంజనీరింగ్, నిట్, కాకతీయ యూనివర్సిటీ వంటి విద్యా కేంద్రాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. యువతలో క్రికెట్‌పై ఉన్న అపారమైన ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, వరంగల్‌లో ఒక ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉందని వివరించారు. సీఎం ఇప్పటికే చేపడుతున్న నగర అభివృద్ధి చర్యలలో భాగంగా క్రికెట్ స్టేడియం మంజూరైతే, అది వరంగల్ నగరానికి ఒక మణిహారంగా మారుతుందని తెలిపారు.

ఎమ్మెల్యేల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి, తక్షణమే సంబంధిత శాఖ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడారు. వరంగల్‌లో క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, తగిన విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని.. త్వరలోనే క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారు. ఈ హామీతో వరంగల్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టులు వరంగల్ క్రీడా రంగానికి కొత్త ఉత్సాహాన్ని అందించి, భవిష్యత్తులో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దే అవకాశం ఉంది.

## పాతబస్తీలోని గల్లీ గల్లీకి
# హిందూ ఆలయాలు



- హైదరాబాద్ నగరం అంతటా బోనాల పండుగ సందడి
- లాల్ దర్వాజ సింహవాహిని మహాకాళి అమ్మవారి ఆలయంలో బండి సంజయ్
- బీజేపీ అధికారంలోకి వస్తే పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు
- హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరూ కలిసి పనిచేయాలి
- పండుగలు వచ్చినప్పుడు ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి.. ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు నిర్మిస్తామని సంచలన ప్రకటన చేశారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల పండుగలు వచ్చినప్పుడు కూడా ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి ఉందని బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో బోనాల వైభవం..ఆషాఢ మాసంలో జరిగే బోనాల పండుగ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఈ ఉత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో.. నగరంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. లాల్ దర్వాజ సింహవాహిని మహాకాళి అమ్మవారి ఆలయం వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఆలయ కమిటీ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం నాలుగు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఇందులో బోనాలు సమర్పించే వారి కోసం ఒక ప్రత్యేక క్యూలైన్ అందుబాటులో ఉంది.

1200 మంది పోలీసులు, 10 షీ టీమ్స్‌తో ఆలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి వీలు కల్పిస్తుంది. భక్తుల ఆరోగ్య సంరక్షణ కోసం రెండు మెడికల్ క్యాంపులను కూడా ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో భాగంగా, మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను (పసుపు, కుంకుమ, బెల్లం, నైవేద్యాలతో నిండిన కుండలు) తలపై పెట్టుకొని, డప్పు వాయిద్యాల మధ్య, పోతురాజుల విన్యాసాలతో ఆలయాలకు చేరుకుంటారు. అమ్మవారికి ఈ నైవేద్యాలను సమర్పించి, తమ కుటుంబాలకు సుఖ సంతోషాలు, ఆరోగ్యం ప్రసాదించాలని వేడుకున్నారు.

**అమ్మవారికి.. బంగారు బోనం సమర్పించిన హైదరాబాద్ కలెక్టర్..**

లాల్ దర్వాజతో పాటు, సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి ఆలయం, బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, కార్వాన్‌లోని అక్కన్న మాదన్న దేవాలయం, గోల్కొండ కోటలోని జగదాంబిక ఆలయం వంటి అనేక ప్రసిద్ధ ఆలయాల్లో కూడా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తెలంగాణ ప్రజలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
21.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఘనంగా శ్రీ బంగారు మైసమ్మ తల్లి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు మోడెమ్ ప్రభాకర్ గౌడ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ పరిధిలో హయత్ నగర్ కోర్టు ఆవరణలో శ్రీ బంగారు మైసమ్మ తల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ మెంబర్ బి. కొండ రెడ్డి, న్యాయవాద సొసైటీ డైరెక్టర్స్ టీ.గిరి, షాయి రెడ్డి, బార్ వైస్ ప్రెసిడెంట్ ఏం సతీష్, జనరల్ సెక్రెటరీ బండి నరేష్, జాయింట్ సెక్రెటరీ బి అంజయ్య గౌడ్, రిప్రెసెంట్ యు సిహెచ్ సుమలత, ట్రెజరీ టి ఈశ్వర్ గౌడ్ ,లైబ్రరీ సెక్రెటరీ ఈ సైదులు గౌడ్, స్పోర్ట్స్ కల్చర్ సెక్రెటరీ ఎస్ రాజేష్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ వి శృతి, బి మేఘన, కె .గోపి శంకర్, వి.సాయి కృష్ణ, శ్రీమతి జయసుధ దేవి, శ్రీమతి పద్మ, సాంబశివుడు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బోనాల వేడుకల్లో పాల్గొన్న దండెం రాంరెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ కమిటీ, కాలని సభ్యుల ఆహ్వానం మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు దండెం రాంరెడ్డి బోనాల వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దెల రవిబాబు, కోట రవీందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చికూరి వెంకటేష్ గౌడ్, కందకట్ల వెంకట్ రెడ్డి, కందుకూరి కైలాస్ నాథ్, పట్టేటి వెంకట్రాములు, సామ జనార్ధన్ రెడ్డి, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, సూదుల రాములు, రాపోలు నర్సయ్య, జమ్మిడి సత్తిరెడ్డి, చింతమల్ల శ్రీనివాస్ రావు, పక్కిరు పద్మారెడ్డి, కొర్రపాటి బ్రహ్మం, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, పద్మ రెడ్డి, రాంరెడ్డి, ముత్యం రెడ్డి, ఎస్.రాజు, ఏ. రాములు, దశరథ్, రాజేష్, రాములు గౌడ్, మోహన్ రెడ్డి, పి.మల్లారెడ్డి, బి. మహేందర్ రెడ్డి, తగ్గడిపల్లి అక్షయ్ రెడ్డి, శ్రీనాథ్ స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

**రాజేంద్రనగర్, విశాలభారతి:** అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, పద్మశాలిపురం, టీఎన్జీవోస్ కాలనీ, ప్రేమావతిపేట్, బాబుల్ రెడ్డి నగర్ నేతాజీ నగర్, బుద్వేల్, అప్కో కాలనీలోని దేవాలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి, ఎల్వీ రెడ్డి, పాండు శ్రీకాంత్ రెడ్డి, అభి, మల్లికార్జున్, శ్రీనాథ్, ఉత్తమ్, కిరణ్, సుమంత్, రాజవర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, సురేష్ ముదిరాజ్ చందు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నిర్వాకంతో రైతులకు నష్టం

## పంటలకు సాగునీరు అందించాలి

**తొర్రూరు, విశాలభారతి:** స్థానిక ఎమ్మెల్యే నిర్వాకంతో రైతులకు నష్టం వాటిల్లుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములు, శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు నాట్లు వేసుకుంటున్న తరుణంలో సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, సరైన సమయంలో నీరు విడుదల చేయకపోవడం వల్ల రైతులు గోసపడుతున్నారన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఎస్సారెస్పీ డిబీఎం 57, 59 , 60 కాలువల ద్వారా నీరు అందించాల్సి ఉన్నా కాలయాపన చేయడం దారుణమన్నారు. రైతులకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి దయాకర్ రావు పాదయాత్ర చేసేవరకు ఎమ్మెల్యేకు ఉలుకు, పలుకు లేదన్నారు. అధికారులతో హడావుడిగా సమీక్షలు జరిపిన ఎమ్మెల్యే ఇంతవరకు ఎందుకు నీరు విడుదల చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుభవ రాహిత్యంతో వ్యవహరిస్తుందని, వ్యవసాయం, రైతు సంక్షేమంపై వారికి అవగాహన లేదన్నారు. దయాకర్ రావు మంత్రిగా ఉన్న సమయంలో సాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాడని, అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష జరిపి కాలువలకు నీరు వచ్చేలా నిరంతర కృషి చేశాడని గుర్తు చేశారు. మూడు రోజుల్లో ఎస్సారెస్పీ కాలువలకు నీరు వదలక పోతే నిరసన ప్రదర్శనలు, పొలాల వెంట పాదయాత్రలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమోస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్యామకూరి ఐలయ్య, కాలు నాయక్, ప్యాక్స్ డైరెక్టర్ జనార్దన్ రాజు, రాయిశెట్టి వెంకన్న, లేగల వెంకటరెడ్డి, పులి వెంకన్న, జాటోత్ స్వామి, చక్కిలేల మణిరాజ్, తూర్పాటి రవి, పేర్ల జంపన్న, పులి సోమలింగం, పెద్ద బోయిన రామ్మూర్తి యాదవ్, మంగళంపల్లి ఆశయ్య, నిమ్మల శేఖర్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, గడ్డం శివమణి తదితరులు

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, విశాలభారతి:** ఆషాడ మాసం బోనాల పండుగా సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్, నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 1, 2, 3, సూర్యనగర్ కాలనీ, గోకుల్ నగర్ కాలనీ,దుర్గానగర్, సింగం చెరువు తండా, అన్నపూర్ణ కాలనీ ల్లోని వివిధ అలయాలల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా డివిజన్లోని ప్రజలకు బోనాల పండుగా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ఈ కార్యక్రమంలో వివిధ ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విధేయులకే మొదటి ప్రాధాన్యత



## సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడపగడపకు చేరవేయాలి

◆ పార్టీలో కష్టపడిన వారికి స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత ◆ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని సోమారం గ్రామంలో తొర్రూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ దే విజయమని,

రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయభేరి మోగించనున్నామని ధీమా వ్యక్తం చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు స్థానిక ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎవరు అధైర్యపడవద్దన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని,కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని, గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు ఋణ మాఫీ లాంటి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ రాఘవరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, విద్యాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చాపల బాపురెడ్డి, పెదగాని సోమయ్య, ధరావత్ రాజేష్ నాయక్, యాకూబ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రామచంద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సహదేవ్, వీరస్వామి, గిరిధర్, అభిరామ్, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు హల్చల్

◆ నిర్మాణంలో ఉన్న భవనం ఎక్కి బెదిరింపులు
◆ చాకచక్యంగా వ్యవహరించి దించిన పోలీసులు



**రాజేంద్రనగర్, విశాలభారతి:** నిర్మాణంలో ఉన్న భవనం ఎక్కిన ఓ యువకుడు కిందికి దూకుతానని మూడు గంటల పాటు పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. పోలీసులు చాకచక్యంగా అతన్ని మాటల్లో పెట్టి కిందికి దించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించిన ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ హైదర్గూడ సిరిమల్లె నగర్ లో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్ మండలం ఘాన్సీమియాగూడ కు చెందిన ఎల్లయ్య గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతడు స్వగ్రామం నుంచి అత్తాపూర్ లోని సిరిమల్లె నగర్ కు వచ్చాడు. నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైకి ఎక్కాడు. గోవ కట్టెల చివరి అంచున నిలబడి కిందకు దూకేస్తానంటూ స్థానికులను బెదిరించాడు. వారు డయల్ 100కు కాల్ చేయడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తన దగ్గరికి వస్తే కిందకు దూకేస్తానంటూ ఎల్లయ్య బెదిరింపులకు పాల్పడ్డాడు.

మూడు గంటల పాటు పోలీసులను, స్థానికులను ముప్పు తిప్పలు పెట్టాడు. ఎస్ఐ రఘు రంగంలోకి దిగి అతన్ని మాటల్లో పెట్టాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పైకి వెళ్లి అతనిని కిందికి తీసుకొచ్చారు. అనంతరం అతడిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి ఎల్లయ్యను కాపాడిన పెట్రోలింగ్ కానిస్టేబుల్ రాఘవేంద్ర, అంజలయ్య, లేడి కానిస్టేబుల్ ను స్థానికులు అభినందించారు.

# గంధం గూడాలో అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ లోని హిందూస్ వ్యాలీ గంధం గుడా లో ఉన్న రేణుక ఎల్లమ్మ దేవి బోనాలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బోనాలకు ఆడపడుచులు బోనాలను ఎత్తుకొగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల మధ్యన రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించి నైవేద్యాన్ని అందించారు. అనంతరం ఈ యొక్క రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు అందుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ బోనాలను బంధుమిత్రుల మధ్యన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్ల చేయడం జరిగింది అలాగే ఏలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది..కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వినయ్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు నాయక్, సెక్రటరీ బాబురావు, ట్రెజరర్ రామ్ రెడ్డి ఇతర ఆలయ సభ్యులైన రాజేందర్, గాల్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య ఇతరులు సభ్యులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**ఆర్మూర్, విశాలభారతి:** బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిసెరం భూమేష్ రెడ్డి ఒక్క లక్ష 25000 వేల 500రూపాయల చెక్కులను ఆదివారం అందజేశారు. మండలం లోని దత్తాపూర్ గ్రామనికి చెందిన జంగాల అనిత, 25 000 వేలు లక్ష్మీనారాయణ కు 60000 వేలు మంతెన పద్మకు 40000 వేల చెక్కులను ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో బాధితులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడానికి కృషి చేసిన వినయ్ రెడ్డికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దత్తాపూర్ గ్రామ అధ్యక్షుడు భూమన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ కార్యవర్గ సమావేశం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించడం జరిగింది, గత 14 నెలలుగా గ్రామపంచాయతీలో పెండింగ్లో ఉన్నటువంటి చెక్కులను వెంటనే విడుదల చేయాలని, పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ స్కేల్ పెంపుదల వేగవంతం చేయాలని కోరారు, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తూ ఓ పి ఎస్ లను వెంటనే క్రమబద్ధీకరించాలని అన్నారు. దీనితోపాటు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల సర్వీసును పరిగణంలోకి తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, జీవో ఎంఎస్ నెంబర్ 317 ద్వారా నష్టపోయిన పంచాయితీ కార్యదర్శుల ను వారి సొంత జిల్లా, జోన్లకు బదిలీ చేయాలని మెడికల్ ఇన్ వ్యాలీ డేషన్ విధానంలో నియమింపబడిన పంచాయతీ కార్యదర్శులకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం పాత పింఛన్ విధానం ఓపిఎస్ అమలు చేయాలని కోరారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులను వెంటనే పదోన్నతులను కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఈ శ్రీనివాస్ కోశాధికారి పండరినాథ్, సి నరేష్,ఎన్ మధుసూదన్ రెడ్డి, డివి రమణారెడ్డి, రాజేష్ గౌడ్, సురేందర్, శ్రీకాంత్, అరుణ్, కవిత, లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల టి పి ఎస్ ఏ అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
21.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily

## తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్లోని ద్వారకమైనగర్ కాలనీలో బోనాల పండుగ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నిర్వహించిన అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ,స్థానిక కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా ఫామ్ ల్యాండ్ దందా

- సాగు భూముల పక్కనే ఫామ్ ల్యాండ్
- ఫామ్ ల్యాండ్‌కి పకడ్బంది ప్రహరీ నిర్మాణం
- రైతులకు ఇబ్బంది,పట్టించుకోని అధికారులు



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** అర్థబలం, అంగబలాలతో ఏమైనా చేసుకోవచ్చనే ధీమాతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులను మచ్చిక చేసుకుంటూ కొందరు రియల్టర్లు ధనార్జన కోసం యథేచ్ఛగా చట్ట విరుద్ధ కార్యకలపాలను సాగిస్తున్నారు. దొడ్డి దారిలో వెంచర్లు, ఫామ్‌ల్యాండ్ ఏర్పాటు చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫామ్‌ల్యాండ్ల అమ్మకాలు సాగిస్తూ కొనుగోలు దారులను నిండా ముంచుతున్నారు. దొడ్డి దారిలో వెంచర్లు, ఫామ్‌ల్యాండ్ ఏర్పాటు చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రైతుల వద్ద భూమి కొంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు.. కమర్షియల్ అమ్మకాలు చేపడుతూ నాలా కన్వర్షన్ చేయకుండానే, డీటీసీపీ అప్రూవల్ కాకుండానే ప్లాట్లు, ఫామ్‌ల్యాండ్ల అమ్మకాలు సాగిస్తూ కొనుగోలుదారులను నిండా ముంచుతున్నారు. వ్యవసాయ భూమి అయినా ఐదు గుంటల్లోపు రిజిస్ట్రేషన్లను కమర్షియల్‌గానే పరిగణించాలనే నిబంధన ఉన్నా.. రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇబ్రహీంపట్నం , కందుకూరు డివిజన్ లలోని నేదునూరు , కొత్తగూడ , పులిమామిడి, యాచారం , అబ్దుల్లాపూర్ మెట్, మంచాల, ఇబ్రహీంపట్నం , కందుకూరు లలో విచ్చల విడిగా ఫామ్ ల్యాండ్స్ దందా కొనసాగుతుంది. ఐదు గుంటల్లోపు భూములు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయాలి. దీనికి ఫీజు ఎక్కువవుతుందని తహసీల్దార్ కార్యాలయంలోనే కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం కనీస విస్తీర్ణ నిబంధన లేకపోవడం కూడా వారికి కలిసివస్తోంది. కొందరు తహసీల్దార్లు కనీసం గుంటన్నైనా నిరభ్యంతరంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే విడికిడి ఉంది. సాగు భూముల్లో నుండి ఫామ్ ల్యాండ్ లోకి వెళ్లడానికి ప్రీకాస్ట్ పలకలు, గనెట్ తో పకడ్బంది గా ప్రహరీలు వేస్తున్నారు.

సాగు భూముల్లో వాణిజ్య అవసరాలకు రోడ్లు, ప్రహరీలకు అనుమతిలేదు. మరి అధికారులేం చేస్తున్నారనేది ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోని సాగు భూములు ఎక్కువ శాతం రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోనే ఉన్నాయి. సాగు భూములను విధ్వంసం చేస్తూ అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. వెంచర్, ఫామ్ ల్యాండ్ లకు గోడలు నిర్మించకూడదని ఉన్నత స్థాయి అధికారులు గతంలోనే చెప్పారు. అలా ప్రవారి నిర్మాణం చేసిన వెంచర్ ల గోడలను కూల్చివేసిన సందర్భాలు ఎన్నో , రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా రియల్ వ్యాపారులు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.



## అంగరంగ వైభావంగా బోనాల పండగ

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ డివిజన్లోని పలు కాలనీలో బోనాల పండుగ సందర్భంగా కాలనివాసులు ఆయా కాలనీలో గల అమ్మవారి ఆలయాల వద్ద బోనాలు, పోతారాజుల విన్యాసాలు, తొట్టెల ఊరేగింపుతో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల పండుగలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రెడ్డి సతీమణి ఈటెల జమున ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో డివిజన్లోని ప్రజలందరిని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని కోరారు, బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన వివిధ కాలనీలు పద్మావతి కాలని,రాఘవేంద్ర కాలనీ, బీడీఎల్ కాలనీ,,ద్వారకమై నగర్,వస్పరి నగర్,వనస్థలిపురం తో పాటు పలు కాలనీల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగానీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, సీనియర్ నాయకులు సంఘీ అశోక్,ఎర్ర శ్రీకాంత్, ఆకుల అరుణ్,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రత్యేక పూజలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:** మణికొండ మున్సిపల్ పరిధిలోని చిత్రపురి కాలనీలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ కావాలని హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిత్రపురి కాలనీ మాజీ కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలిఅనిల్ కుమార్ ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు.



## దేవాలయాలను సందర్శించిన రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్‌నగర్ డివిజన్ నందు బోనాల పండుగ సందర్భంగా వివిధ కాలనీల్లో దేవాలయాలను రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి సందర్శించడం జరిగింది. హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్ ఆహ్వానం మేరకు బోనాల పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి డివిజన్లోని రాఘవేంద్రనగర్ కాలనీ, బీడీఎల్ కాలనీ, ద్వారకామాయి నగర్ కాలనీ తో పాటు వివిధ బస్తిలు కాలనీలల్లో దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆషాఢమాసం శ్రీ కొండ పోచమ్మ తల్లికి బోనమెత్తిన సీతక్క

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** వనస్థలిపురం ప్రశాంత్ నగర్ కాలనీ నందు గల శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో అదివారం నిర్వహించిన ఆషాఢమాసం శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొని బోనం ఎత్తిన తెలంగాణ ఆడపడుచు రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ(సీతక్క) ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు ధనసరి అనసూయ(సీతక్క) అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ కొండ పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. అనంతరం చిలుక మధుసూదన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు హాజరై వారి కుటుంబసభ్యులతో సరదాగా గడిపారు. చిలుక మధుసూదన్ రెడ్డి కుటుంబస భ్యులు రాష్ట్ర మంత్రి శ్రీ సీతక్కని ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్సీ ఏ వి యన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, దేవాలయ చైర్మన్ సంరెడ్డి భుజంగరెడ్డి, పద్మారెడ్డి, వీరేశం, కృష్ణ రెడ్డి, యుగంధర్ రెడ్డి, బాలాజీనాద్ పాల్గొన్నారు.



## దేవేందర్ నగర్ ఫేజ్ 2 అధ్యక్షుడిగా చిన్నం గణేష్

**బోడుప్పల్, విశాలభారతి:** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ ఫేజ్ 2 కాలనీలో ఎన్నికల నిర్వహించారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం గణేష్ విజయం సాధించాడు. అదివారం కాలనీ అసోసియేషన్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటి పడగా చిన్నం గణేష్ కు 220 ఓట్లు రాగ సమీప ప్రత్యర్థి భగవంతం కు ఓట్లు 36 పోలాయ్యాయి,చెల్లని ఓట్లు పోలినట్లు తెలిపారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు బైరుగొండ మల్లేష్, సీసాల సత్తయ్య,చల్లా నరసింహులు, రవి,సుధాకర్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. అనంతరం చిన్నం గణేష్ విజేతగా నిలిచినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి దోహద పడిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పోగుల నరసింహ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ 13 వ డివిజన్ ఇంచార్జ్ జెన్న రాజు లకు ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### కందుకూరి బాలరాజ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన కొండాపురం శ్రీశైలం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి బాలరాజ్ అనారోగ్యం కారణంగా గత వారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం శ్రీశైలం మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ . 6 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలరాజ్ కుటుంబ సభ్యులకు భవిష్యత్ లో అండగా ఉంటానని భరోసానిచ్చారు. శ్రీశైలం వెంట బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రకాంత్,సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, యంజాల యాదయ్య,ముచర్ల సతీష్, పంది వంశీ, నారోజు శ్రీను చారి, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# నాకు పెళ్లి మంత్రాలు వచ్చు.. చావు మంత్రాలు వచ్చు

### పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్

**తొర్రూరు, విశాలభారతి:** తన రాజకీయ అభివృద్ధికి అన్నివేళలా అండగా నిలిచిన సోమారం గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తెలిపారు. తొర్రూరు మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ సోమారం ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా తన నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, తన దుఃఖంలో,సంతోషంలో గ్రామ ప్రజలు భాగస్వాములయ్యారని.. వారి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. త్వరలో తన తల్లి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని, దానికై రూ. 25 లక్షలు డిపాజిట్ చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ట్రస్టు ద్వారా గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకుంటానని తెలిపారు. ట్రస్టును సైతం గ్రామస్తులే నిర్వహిస్తారని పేర్కొన్నారు.



కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ నాయకులను కలుపుకొని పోవడానికి కృషి చేయాలని, నాయకులను కలుపుకోకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్నారు.

తాను బ్రాహ్మణుడినని.. తనకు పెళ్లి మంత్రాలు వచ్చు, చావు మంత్రాలు వచ్చునని పేర్కొన్నారు. 2001 నుంచి తాను చెప్పినవారు గెలిచారని అదే కోవలో తాను చెప్పిన మేరకు తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి విజయం సాధించిందని తెలిపారు. మనకు మద్దతుగా నిలిచిన వారికి అండగా ఉంటామని, ఇబ్బందులు కలిగిస్తే తగు రీతిలో సమాధానం చెప్తామని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు జాటోత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ లు తమ్మడపల్లి సంపత్, బానోతు చందులాల్, దర్శల కర్ణాకర్, యాకాంతం, స్థానికులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.